## యాంటీ డ్రగ్ వాలీబాల్ టోర్నమెంట్-2025లో కోరుట్ల జట్టు విజయం



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్ట్,01,::** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐ పి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఆంటీ డ్రగ్ వాలీబాల్ టోర్నమెంట్-2025లో కోరుట్ల సర్కిల్ వాలీబాల్ జట్టు అద్భుత ప్రతిభను కనబర్చింది. హెూరా హెూరీగా జరిగిన పోటీలో ఈ జట్టు ప్రథమ స్థానం సాధించి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా మొదటి బహుమతి, ప్రైజ్ మనీ అందుకుంది. ఈ జట్టు విజయానికి తోడ్పాటు అందించిన మెట్ పల్లి డీఎస్పీ ఎ. రాములు జట్టును మొదటి నుంచి నడిపించి ప్రోత్సహించిన కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సురేష్ బాబు, కోరుట్ల ఎస్సై చిరంజీవి, కథలాపూర్ ఎస్సై నవీన్ కుమార్, టీమ్ కెప్టెన్ మహమ్మద్ ఆమెర్, టీమ్ కోచ్ మహమ్మ ద్ భారి, గంగాధర్ ను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయంతో జిల్లా యువతకు స్ఫూర్తిగా నిలిచిన కోరుట్ల సర్కిల్ జట్టుకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో విజేతగా నిలవడం గర్వకారణమని ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.


19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 02 ఆగస్టు 2025 పేజీలు : 8


## గెలుపోటములు సహజం... క్రీడా స్ఫూర్తి తప్పనిసరి

- -క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం
- -జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
- -మెగా వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతం
- -విజేత జట్లకు బహుమతులు అందజేసిన జిల్లా ఎస్పీ








**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 1:** గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తి తప్పనిసరని, క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. యువతను మాదకద్రవ్యాల ముప్పు నుంచి దూరంగా ఉంచుతూ, క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలి వైపు ప్రోత్సహించాలనే ముఖ్య లక్ష్యంతో జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వాలీబాల్ టోర్నమెంట్ ఉత్సాహభరితంగా శుక్రవారం విజయ వంతంగా ముగిసింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని,ఏ ఆటలోనైనా గెలుపు,ఓటమి అనేది సహజం కాని చివరి వరకు పోరాడాలన్నారు. ప్రతి ఒక్కరిలో టీమ్ స్పిరిట్ ఉండలని అపుడే విజయం మన చెంతకి చేరుతుందన్నారు. ఇక్కడ కి వచ్చిన క్రీడాకారులు మంచి ప్రతిభ చూపించారన్నారు. భవిష్యత్తు లో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలలో ఆడాలని అన్నారు. స్పోర్ట్స్ కోటా తో కూడా ఉద్యోగాలకు ఎంపికయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. సందర్భంగా గెలుపొందిన మొదటి మూడు జట్లకు షీల్డ్ మరియు నగదు బహుమతిని అందజేసి అభినందించారు. ఈ మెగా వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతం చేయడంలో కృషి చేసన పోలీస్ అధికా రులు, సిబ్బంది ఈ వాలీబాల్ టోర్నమెం ట్ను కు సహకరించిన పీఈటీలకు ప్రత్యేకంగా శాలువాతో సత్కరించి షీల్డ్ ను అందజేసి అభినందించారు. ఏడూ జట్లు పాల్గొన్న ఈ పోటీలో చివరి దశకు అర్హత సాధించిన మూడూ జట్లను జిల్లా ఎస్పీ స్వయంగా బహుమతులతో సత్కరించారు. మొదటి బహుమతి: కోరుట్ల సర్కిల్ జట్టు (ట్రోఫీ 10000 నగదు బహుమతి, రెండవ బహుమతి: మెట్‌పల్లి సర్కిల్ జట్టు (ట్రోఫీ 7000 నగదు బహుమతి), మూడవ బహుమతి: ధర్మపురి సర్కిల్ జట్టు (ట్రోఫీ ం5000 నగదు బహుమతి) లను అందించారు. జగిత్యాల, మెట్పల్లి డిఎస్పీ లు రఘు చందర్,రాములు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు వేణు, సైదులు,మరియు సి.ఐ లు, అనిల్ కుమార్ సుధాకర్, కరుణాకర్ ,రామ్ నరసింహారెడ్డి, సురేష్ , ఎస్ఐలు పోలీస్ సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

### నేడు మంథని నియోజకవర్గంలో
## మంత్రి శ్రీధర్ బాబు పర్యటన



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 1.** మంథని నియోజకవర్గంలో శనివారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్ల శ్రీధర్ బాబు వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వ్యక్తిగత సహాయకులు ఆకుల కిరణ్ తెలిపారు. ఉదయం 8-00 గంటలకు మలహర్ రావు మండలం తాడిచెర్ల గ్రామంలో 50 లక్షల నిధులతో నిర్మించిన నూతన వ్యవసాయ సహకార పరపతి సంఘం భవనాన్ని మరియు 20 లక్షలకు నిధులతో నూతన గ్రంధాలయం భవనాన్ని, 15 లక్షలతో సిసి రోడ్లను, ప్రారంభోత్సవం చేయనున్నారు. అలాగే తహసిల్ కార్యాలయపు ఆఫీస్ కాంపౌండ్ వాల్ శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 9-00 గంటలకు ఎగ్లాస్ పూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో నూతనంగా 2కోట్ల 70 లక్షలతో నిర్మించబోతున్న బాయ్స్ హాస్టల్ భవనానికి మంత్రి చేతుల మీద శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 9-30 నిమి..లకు మంథని మున్సిపాలిటీ పరిధిలో 6 కోట్ల 70 లక్షలతో నిర్మించిన మంథని పెట్రోల్ బంక్ ఏరియా, పెద్దపల్లి రోడ్డు, గోదావరిఖని రోడ్డు నూతనంగానే నెలకొల్పబడిన సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభోత్సవము చేయనున్నారు. ఉదయం 10-00 గంటలకు సింగరేణి సి ఎస్ ఆర్ కింద పదో తరగతి విద్యార్థులకు ఉపయోగపడే క్యూఆర్ కోడ్స్ మెటీరియల్స్ ప్రభుత్వ కాలేజీ గ్రౌండ్ లోని ప్రభుత్వ హైస్కూల్ లో మంత్రి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయనున్నారు, అటవీ శాఖ %ఽ% మునిసిపల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వన మహెూత్సవం కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 10-30నిమి..లకు మంథని -2లో

## అంగన్వాడి కేంద్రాలకు నూతన భవనాలు



- -కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- -రూ. 20 కోట్లతో 170 అంగన్వాడీ కేంద్రాలకు నిధులు మంజూరు
- -ప్రీ ప్రైమరీ విద్య బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు
- -తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట ఆగస్టు 01 :** ప్రీ ప్రైమరీ విద్య బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. డీఎంఎఫ్టీ నిధులతో ఎల్లారెడ్డిపేట మండలం కిషన్ దాస్ పేట ప్రాథమిక పాఠశాల ఆవరణలో మరియు తంగళ్ళపల్లి స్వామి వివేకానంద కాలనీ, పాత వాడ లలో నూతనంగా నిర్మించిన 3 అంగన్వాడీ కేంద్రాల భవనాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కే కే మహేందర్ రెడ్డి తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లాలో మొత్తం 585 అంగన్వాడీ కేంద్రాలు ప్రైవేట్ భవనాల్లో కొనసాగుతున్నాయని వివరించారు. డీఎంఎఫ్టీ నిధులు రూ. 20 కోట్లతో జిల్లాలోని ఆయా మండలాల్లో మొత్తం 170 అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని -2లో

### అన్ని శాఖల సమన్వయంతో
## ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం





- -జిల్లాలో 36 మంది బాల కార్మికులకు విముక్తి
- -జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 1:** బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, మరియు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం కోసం ఒక్కో సబ్ డివిజన్ పరిధిలో ఒక సబ్- ఇన్స్ పెక్టర్, ముగ్గురు కానిస్టేబుల్స్,ఒక మహిళ కానిస్టేబుల్ ను ప్రత్యేకంగా కేటాయించి చైల్డ్ లైన్ తో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని, ఇందులో భాగంగా ఈ సంవత్సరం జులై 1 నుండి 31వరకు - 2లో

## మత్స్యకారుల సమస్యలను పరిష్కరించండి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 1.** మత్స్య కారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర మత్స్యశాఖ ఛైర్మన్ కు పలు సమస్యల వినతి పత్రం పెద్దపల్లి మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్స్ జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. హైదరాబాద్ లోని రాష్ట్ర ఫిషరీస్ కార్యాలయంలో రాష్ట్ర ఫిషరీస్ ఛైర్మన్ శ్రీ మెట్టు సాయికుమార్ ని పెద్దపల్లి జిల్లా మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్స్ అందరు కలిసి పలు సమస్యల పై వినతి పత్రం అందజేయడం జరిగింది..వాటిలో ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం అందించే ఉచిత చేప పిల్లల పంపిణీ గత ఏడాది నాసిరకం చేప పిల్లలను చాలా ఆలస్యంగా ఇవ్వడంతో రాష్ట్ర వ్యాప్తంగా వాపస్ పంపడం జరిగింది ఈ యేడాది అయిన నాణ్యమైన పెద్ద చేప పిల్లలను సరైన సమయంలో అందించాలని అలాగే మత్స్యకారులకు మత్స్యశాఖ పథకాలు పెట్టీ మత్స్యకారులకు తోడుగా ఉండాలని కోరడం జరిగింది..ఇట్టి ఈ సమస్యల పైన రాష్ట్ర ఛైర్మన్ గారు సానుకూలంగా స్పందిస్తూ గత యేడాది లాగ జరిగిన తప్పులు ఈసారి పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకొని మత్స్య కార్మికులకు కొత్త పథకాలు పెట్టీ ప్రోత్సహిస్తాము అని హామీ ఇవ్వడం జరిగింది..ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా డైరెక్టర్స్ పోతరవేని క్రాంతి కుమార్ అయిలావేని వీరాస్వామి పెద్దపల్లి సుజాత పోచయ్య చిట్ల శ్రీనివాస్ తాళ్ళ తిరుపతి రేళ్ళ కోటయ్య బోయిరి శ్రీకాంత్ పొలవేని మొండయ్య మాజీ వైస్ ఎంపీపీ పిట్టల రవి కుమార్ పాల్గొన్నారు...

### జర్నలిస్టుల సంక్షేమమే

## ధ్యేయంగా పనిచేస్తాం



**చురకలు విలేఖరిజగిత్యాల, ఆగస్టు, 01 :** జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని టీ యు డబ్ల్యూజే (ఐజెయు) జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమం కోసం పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. వృత్తి పరంగా ఎన్నో ఒత్తిడిలకు లోనవుతూ అనారోగ్యానికి గురవుతున్న జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కోసం జర్నలిస్టు సంక్షేమ నిధిని ఏర్పాటు చేసేందుకు తీర్మానించారు. జర్నలిస్టులకు వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంచేందుకు తెలంగాణ మీడియా అకాడమీ ద్వారా శిక్షణ తరగతులు నిర్వహించేందుకు నిర్వహించారు. జిల్లా కార్యవర్గంలో ప్రాతినిధ్యం లేని మండలాల నుండి స్థానిక ప్రెస్ క్లబ్ బాధ్యుల సూచనతో జిల్లా కమిటీ లోకి తీసుకోవాలని నిర్ణయించారు. ఓటర్ లిస్ట్ లో తప్పులను సవరించి అర్హులైన కొత్త సభ్యులకు సభ్యత్వం ఇస్తూ సభ్యులందరికీ గుర్తింపు కార్డులు అందజేయాలని సమావేశంలో తీర్మానించారు. మండల ప్రెస్ క్లబ్బులను బలోపేతం చేయడంతో పాటు గడువు ముగిసిన మండల ప్రెస్ క్లబ్ ల ఎన్నికలు నిర్వహించేందుకు కన్వీనర్లను నియమించి రెండు నెలలలోగా ఎన్నికలు జరిపేందుకు తీర్మానించారు. జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించి జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించాలని తీర్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎలాంటి భేదాభిప్రాయాలకు తావివ్వకుండా జిల్లాలోని సీనియర్ జర్నలిస్టుల సహకారంతో జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా జిల్లా యూనియన్ పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె. సురేంద్ర కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, లక్ష్మణ్ యాదవ్, టీవీ సూర్యం, ఆదిల్, జిల్లా బాధ్యులు సిరిసిల్ల వేణు గోపాల్, హరికృష్ణ, హైదర్, అల్లే రాము, చంద్రశేఖర్, రాజకుమార్, నరేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్ర్రాలకు నూతన భవనాలు

**మొదటి పేజీ తరువాయి....** తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గం పరిధిలో మొత్తం 49, ఎల్లారెడ్డిపేట మండలంలో మొత్తం 9 కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. అన్ని భవనాలు రానున్న ఆరు నెలల్లో అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ వెల్లడించారు. ఇందులో భాగంగా మొదటి అంగన్వాడీ కేంద్రాన్ని కిషన్ దాస్ పేటలో ప్రారంభించామని వివరించారు. భవనం త్వరగా పూర్తి చేసేలా విధులు నిర్వర్తించిన అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు.ప్రీ ప్రైమరీ విద్య బలోపేతానికి అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. నూతన భవనాలు నిర్మించి, మౌలిక వసతులు కల్పిస్తుందని పేర్కొన్నారు. పిల్లలు ఆడుతూ...పాడుతూ విద్యను అభ్యసించే అవకాశం వస్తుందని వివరించారు. అనంతరం అంగన్వాడి పిల్లల చేత గేయాలను పాడించి వారితో ముచ్చటించారు, తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా వాల్ పోస్టర్ లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సాబేరా బేగం, ఏం సి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఈ.ఈ పి.ఆర్ సుదర్శన్ రెడ్డి, ఎంపీడీవో సత్తయ్య,ఎపి రాజు , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య , జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి, పట్టణ ఆధ్యక్షులు చెన్ని బాబు , కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడ విజయ్ రెడ్డి, మర్రి శ్రీనివాస్ రెడ్డి, గిరిదర్ రెడ్డి, బందారి బాల్ రెడ్డి, గంట బుచ్చా గౌడ్, సూడిది రాజేందర్, మెండే శ్రీనివాస్ యాదవ్,షకీల్, రాజేష్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ అంగన్వాడీ టీచర్లు, ఆయాలు స్థానిక కాంగ్రేస్ పార్టీ నాయకులు విద్యార్థుల తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంథని నియోజకవర్గంలో మంత్రి శ్రీధర్ బాబు

**మొదటి పేజీ తరువాయి....** మండల పరిషత్ కార్యాలయం వద్ద నమూనా ఇందిరమ్మ ఇంటిని, మంథని మునిసిపాలిటీలో త్వరలో 20 కోట్ల 50 లక్షల రూపాయలు ప్రతి లబ్ధిదారునికి ఐదు లక్షల ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు నిర్మించబోతున్న 410 ఇల్లులకు పైలాన్ శంకుస్థాపన గౌరవ మంత్రి గచేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసి అక్కడే ఉపాధి హామీ నిధుల నుండి నూతన గ్రామపంచాయతీ భవనాలకు కోటి 40 లక్షలతో మంథని మండలంలోని అడవి సోమనపల్లి, ఖానాపూర్, మల్లేపల్లి, అరెంద, గోపాల్ పూర్, ఉప్పట్ల, తోటగోపయ్యపల్లి గ్రామపంచాయతీ నూతన భవనాలకు శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 11-00 గంటలకు మంథనిలోని మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద నూతన ఎన్నిక కాబడిన వ్యవసాయ కమిటీ చైర్మన్ %\&% పాలకవర్గం సన్మాన కార్యక్రమంలో పాల్గొంటారు.ఉదయం 12-00 గంటలకు మంథని గంగాపురి వద్ద ఆర్ఆర్ గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం మంథని , రామగిరి, ముత్తారం, కమాన్ పూర్ నాలుగు మండలాల బ్ధిదారులకు మరియు అన్ని మండల 308 సీఎంఆర్ఎఫ్ (కోటి 8లక్షలు విలువ చేసే) చెక్కులు,14 కల్యాణ లక్ష్మి చెక్కుల లబ్ధిదారులకు మంథని ఆర్ ఆర్ గార్డెన్ లో గౌరవ మంత్రి చేతుల మీదుగా అందజేయనున్నారు, మరియు అక్కడే ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో నిర్వహించి సెలబ్రేషన్ లో పాల్గొంటారు. మధ్యాహ్నం 2-00 గంటలకు రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో 2 కోట్ల 60 లక్షల నిధులతో నిర్మించిన కల్వచర్ల నుండి లొంక కేశారం వరకు సీసీ రోడ్డు ప్రారంభోత్సవం చేయనున్నారు. మధ్యాహ్నం 3-00..గంటలకు కమాన్ పూర్ లోని మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద నూతన ఎన్నిక కాబడిన వ్యవసాయ కమిటీ చైర్మన్ పాలకవర్గం సన్మానంలో పాల్గొంటారు.

### అన్ని శాఖల సమన్వయంతో

# ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం

**మొదటి పేజీ తరువాయి...** ఆపరేషన్ ముస్కాన్ -11 కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది ఇందులో 36 మంది బాలకార్మికులను గుర్తించి సీడబ్ల్యూసీ (చైల్డ్ వెల్ఫేర్ కమిటీ) ముందు హాజరుపరచడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మానందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, మరియు ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుందని, ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరని తెలిపారు. బాలకార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ ముస్కాన్ 11 విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని అభినందించారు.

# పీఎం కిసాన్ క్రింద... ఏటా రూ.6 వేల ఆర్థిక సహాయం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 1.** పాలకుర్తి మండలంలోని పూర్తి వ్యవసాయ పట్టాదారులు సంఖ్య సుమారు 8647 మంది గాను 3724 మంది రైతులకు కిసాన్ నిధులకు అర్హులు ఇట్టి అర్హులైన రైతులకు ఒక్కొక్కరికి ఆగస్టు 2న రూ.2 వేలు నేరుగా వారి ఖాతాల్లో నిధులు జమ చేయనున్నట్లు వ్యవసాయ అధికారి ఒక ప్రకటన లో వెల్లడించారు ,ఇందుకు గాను 20వ విడతలో మన మండలం లో రూ.74.48 లక్షలు నగదు మన రైతులకు నేరుగా ఖాతా లో పంపిణీ చేయనున్నారు అని వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ తెలిపారు.ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ పథకం ఫిబ్రవరి 2, 2019లో




ప్రారంభించారు ,ఈ పథకం కింద అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రూ.6 వేల ఆర్థిక సాయం అందజేస్తారు. ఈ నిధులు నాలుగు నెలలకు ఒకసారి రూ.2 వేల చొప్పున మూడు విడతల్లో డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ (డీబీటీ) ద్వారా రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తారు స్పష్టం చేశారు. ఈ పథకం అందరూ పొంద లేరు ఉదాహరణకు ప్రభుత్వ ఉద్యోగులు (ప్రస్తుత లేదా పదవీ విరమణ),రాజ్యాంగ పదవులు నిర్వహిస్తున్న (గత మరియు ప్రస్తుతం ) ,ఆదాయపు పన్ను చెల్లింపు దారులు, నెలవారీ పిఎఫ్ కట్టింగ్ కలిగిన ఉద్యోగులు, రూ.10,000 కన్నా ఎక్కువ పెన్షన్ పొందేవారు,డాక్టర్లు, ఇంజనీర్లు, సిఏలు లాంటి నిపుణులు, ఆధార్ తో లింక్ చేయని బ్యాంకు ఖాతాలు ఉన్నవారు అర్హులు కారని తెలిపారు .అలాగే ఈ పథకం పొందుతున్న రైతుల ఈబి కేవైసీ పూర్తి చేయకుంటే ,ఆధార్ కార్డు బ్యాంకు ఖాతాకు లింక్ చేయని లేదా రికార్డులు అసంపూర్ణంగా ఉన్నవారికి ఫార్మర్ రిజిస్ట్రీ / రైతు గుర్తింపు కార్డు ఇంకా నమోదు చేసుకొని వారు ఈసారి కూడా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ పథకం వర్తించదని స్పష్టం చేశారు . ముఖ్యంగా పీఎం కిసాన్ అర్హత మరియు డబ్బు జమ విషయాలు కేవలం మీ దగ్గర ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులు / లను మాత్రమే సంప్రదించి నేరుగా మీ సందేహాలు నివృత్తి చేసుకోండి అలాగే మన పాలకుర్తి మండలంలో మూడు క్లస్టర్లలో ని రైతువేదికల నందు విస్తరణ అధికారులు లను సంప్రదించి మండల రైతులు తమ గ్రామాలకు సంబంధించిన ఫార్మర్ రిజిస్ట్రీ /రైతు గుర్తింపు కార్డు కొరకు నమోదు చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము.పాలకుర్తి రైతు వేదిక ఏ ఈ ఓ - బి.శశిధర్ - 7569945212. పుట్నూర్ రైతు వేదిక ఏ ఈ ఓ ఎం.యోజన - 7569940336.

# ఆలయాలకు శ్రావణ శుక్రవారం శోభ

**-ఘనంగా కుంకుమ పూజలు**

**-అమ్మ వారికి ఓడిబియ్యం సమర్పించిన మహిళలు**



**చురకలు విలేకరి జగిత్యాల అగష్టు (01) :** మహిళలు,భక్తులు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకోగా ఆలయాలు శ్రావణ శుక్రవారం శోభను సంతరించుకున్నాయి.జగిత్యాల రూరల్ మండలం పొలాసలో 108 శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో శుక్రవారం పెద్ద సంఖ్యలో మహిళలు అమ్మవారికి పూజలు చేసి ఓడిబియ్యం సమర్పించారు.శ్రీ లలితామాత ఆలయంలో ఆలయ ఫౌండర్ ట్రస్టి చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో సుహాసినిలు లలితసాహస్ర నామ పారాయణం గావించి శ్రీ చక్రాలకు భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు.జగిత్యాల పట్టణం చింతకుంట వద్ద శ్రీ సూర్య ధన్వాంతరి దేవాలయంలో ధనలక్ష్మి సేవా సమితి ఆధ్వర్యంలో మాతలు అమ్మవారికి కుంకుమ పూజలు చేసి, పంచామృతాలతో అభిషేకం చేసి, లలితాసహస్ర నామ పారాయణం చేశారు.పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడిబియ్యం సమర్పించారు.కుంకుమపూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం, చీరను ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు.అష్టలక్ష్మి దేవాలయం,శివాలయం,సహస్రలింగాల దేవాలయం,తదితర ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమములో జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, చెల్లం స్వరూప, ఉటూరి కళ్యాణి, అర్చన, పొంపట్టి సులోచన,రంగ ప్రసన్న, ఆడెపు వనజ, అపర్ణ, ఆనంతుల అంజలి, పెద్ది అశ్విని,గట్టు భాగ్యలక్ష్మి, మహేందర్,రాజేష్,వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్,అర్చకులు అజయ్ శర్మ,చిలుకముక్కు నాగరాజు,మహిళా సమితి సభ్యులు స్వాతి,గీత,సంధ్య, జయ శ్రీ,అన్నపూర్ణ,తార,సుజాత, రమాదేవి,పుష్ప లత, లక్ష్మి, దితదితరులు పాల్గొన్నారు.

# బిడ్డకు తల్లిపాలే ఆరోగ్యధాయకం

**-అంగన్వాడీలలో తల్లి పాలవారోత్సవాలు నిర్వహించాలి**

**-ఇబ్రహింపట్నం మండల అంగన్వాడీ సూపర్వైజర్ శోభారాణి**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (01) :** బిడ్డకు తల్లిపాలే అరోగ్య ధాయకమని, అంగన్వాడీ కేంద్రలలో అగష్టు 1 నుండి 7 వరకు తల్లి పాలవారోత్సవాలు నిర్వహించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల అంగన్వాడీ సూపర్వైజర్ శోభారాణి అన్నారు.శుక్రవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యలయంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా సుపర్వేజర్ తల్లిపాలపై గర్భిణీలకు బాలింతలకు అవగాహన కల్పించారు.గర్భిణీగా ఉన్నప్పుడే తల్లిపాల పట్ల అవగాహన కలిగి ఉండలని, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని,కేవలం ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని, ఆరు నెలల తర్వాత అదనపు ఆహారం మొదలు పెట్టి తల్లి బిడ్డకు కనీసం రెండు సంవత్సరాలు తల్లిపాలు కొనసాగిస్తూ ఆహారం పెట్టాలన్నారు. ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా లాగా పని చేస్తాయని, తల్లిపాలు సులువుగా జీర్ణం అవుతాయి తల్లిపాలు తాగడం వలన బిడ్డ ఆరోగ్యంగా సురక్షితంగా ఉంటుందని, డబ్బా పాల వలన ఇన్ఫెక్షన్స్ వస్తాయన్నారు. అందుకనే బిడ్డకు తల్లిపాలు పట్టించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో పిహెచ్ఎన్ఓ హేమలత, అంగన్వాడీ టీచర్లు రాధా, రాజ కళ, భాగ్యలక్ష్మి, మంజుల, రమాదేవి, ప్రమీల, ఇందిర,ఆశా కార్యకర్తలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# దోమలు కుట్టకుండా ఉండాలంటే పుట్టకుండా చేయాలి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (01) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని గోదుర్,తిమ్మపుర్,తిమ్మపుర్ తండ, యామపుర్,ఫకిర్ కోండాపుర్, వేములకుర్తి,బర్దిపుర్,ములరాంపుర్, ఎర్దండి, కోమటికోండాపుర్,వర్షకోండ, డబ్బ,ఎర్రపుర్,అమ్మకపెట్, ఇబ్రహీంపట్నం,కేశాపుర్,కోజన్ కోత్తుర్ గ్రామలలో ప్రతి శుక్రవారం గ్రామ పంచాయతి సిబ్బంది,ఆరోగ్య సిబ్బంది,అంగన్వాడీలు స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు.పలు ప్రదేశాలలో బ్లిచింగ్ చల్లించి దోమల నివరణ చర్యలు చెప్పటారు.పరిసారలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ప్రతి శుక్రవారం డ్రై డే పాటీంచాలని గ్రామస్తులకు సిబ్బంది సుచించారు. ఈకార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పాటించవలసిన ముఖ్య సూచనలు:-**




ఇంట్లో నిలువ నీరు ఉండకుండా చూసుకోవాలి ఇంటిని శుభ్రంగా ఉంచాలి, పాత టైర్లు, కొబ్బరిచిప్పలు, పగిలిన సీసాలు, ప్లాస్టిక్ కప్పులు, టీ కప్పులు తొలగించాలి,వారానికి ఒకసారి నీటి డబ్బాలు,డ్రములు శుభ్రపరచాలి ,కూలర్లు, ఫ్రిజ్,ఎసిలలో నీరు నిల్వ కాకుండా పరిశుభ్రంగా ఉంచాలి, కిటికీలు, డోర్లకు దోమల జాలీలు అమర్చుకోవాలి,పరిసరాల్లో నీటి గుంతలు పూడ్చాలి.పెద్ద నీటి నిల్వల్లో ఇంజనాయిల్/ఆయిల్ బాల్స్ వేయాలి. డోర్లు, వాష్‌రూమ్స్ మూలల్లో "హిట్ బ్లాక్" స్ప్రే వాడాలి,పిల్లలు మరియు పెద్దలు ఫుల్ స్లీవ్స్ దుస్తులు ధరించాలి, మస్కిటో రిపెలెంట్లు వాడాలి (కోయిల్స్, లిక్విడ్స్,క్రీములు).

**దోమల వల్ల వచ్చే వ్యాధులు మలేరియా, డెంగ్యూ నివారించండి**

**ఇబ్రహింపట్నం డాక్టర్ హరిష్**

గ్రామలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలి ఇంటి లోపల, బయట నిలువ నీరు లేకుండా చుసుకోవాలి.దోమలు కుట్టకుండా ఉండాలంటే పుట్టకుండా చేయాలి, సిజనల్ వ్యాధులు ప్రభల్లకుండా వేడి ఆహరం ఎప్పటికప్పుడు స్వికరించాలి.



## ఇబ్రహింపట్నం ఎంపిడిఓగా సలిం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఆగష్టు (01) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గా శుక్రవారం మహ్మద్ సలీంబాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా మండల ప్రత్యేక అధికారి బి.నారాయణ ఎంపిడిఓ రామకృష్ణలు నుతన ఎంపిడిఓను అహ్వానించారు.ఇక్కడ పంచాయతీ కార్యదర్శులు,ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ లు, ఉపాధి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రిలివ్ అయి వెలుతున్న ఎంపిడిఓ రామకృష్ణకు సన్మాణం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఆగష్టు (01) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గా గత కోంత కాలం గా పనిచేసిన ఇంచార్జి ఎంపిడిఓ రామకృష్ణ ను శుక్రవారం మండల ప్రత్యేక అధికారి బి.నారాయణ ప్రస్తుత ఎంపిడిఓ సలిం లు రిలివ్ అయిన సందర్భంగా శాలువతో సన్మాణించి మెక్కను బహుకరించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ లు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నరు.

## పౌల్ట్రీ రైతులు నాణ్యమైన ఫీడ్ వాడి అధిక దిగుబడి పొందాలి

**-ఎస్ ఆర్ రోహిణి ఫిడ్ వరంగల్ జోన్ ఎజిఎం నవిన్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఆగష్టు (01) :** పౌల్ట్రీ రైతులు నాన్యమైన ఫీడ్ వాడి అదికదిగుబడి పోందాలని ఎస్ ఆర్ రోహిణి ఫిడు వరంగల్ జోన్ ఎజియం నవిన్ అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో శ్రీరాజరాజేశ్వర పౌల్ట్రీ డిస్ట్రిబ్యూషన్ ఆధ్వర్యంలో పలువురు పౌల్ట్రీ రైతుల అవగాహన నిర్వహించారు. నవిన్ మాట్లాడుతు అదిక దిగుబడి పోందేందుకు నాన్యమైన ఫిడ్ ను వాడటం తోపాటు, పరిసరాలను శుభ్రం చేసుకోవలన్నారు. అనతరం నవిన్ ను పలువురు రైతులు శాలువతో సన్మాణం చేశారు. ఈకార్యక్రమంలో యామపుర్ సహకారసంఘ చైర్మన్,ఫిడ్ డిలర్ అంకతి రాజన్న, పౌల్ట్రీ రైతులు ఇజాపు రాజరెడ్డి,గుజ్జే గంగాధర్ ,అంకతి రాజలింగం, గుమ్మల నరేష్,అరె గంగరెడ్డి,మెగిలి ఎసు, అరె రమేష్, సున్నం దశరథం,దోనికెన ప్రశాంత్,కల్లెడ గణేష్, ఎడిపెల్లి గంగారెడ్డి,కుమ్మరిపెల్లి మల్లేశ్, పుప్పాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల ఎమ్మెల్యే అసత్య ఆరోపణలు మానుకోవాలి



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, ఆగస్టు 1 :** కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ అసత్య ఆరోపణలు మానుకోవాలని మెట్ పల్లి సింగిల్ విండో చైర్మన్ కోమిరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మెట్ పల్లి సింగిల్ విండో చైర్మన్ కోమిరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 2003లో 121 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం 2024 సంవత్సరం లో 524 మెట్రిక్ యూరియా 2025లో 1224 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో సొసైటీ సంబంధించిన గ్రామాలకు అత్యధిక యూరియా వచ్చిందన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఈ విషయాలను గ్రహించాలని, బట్ట కాల్చి మీద వేసినట్టు మాట్లాడవద్దని, ప్రభుత్వంపై యూరియా ఆరోపణలు చేయడం అవగాహన లేకుండా మాట్లాడడం పద్ధతి కాదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో అత్యధిక యూరియా రైతులకు అందుతుందని, రైతులు గ్రహిస్తున్నారని అసత్య ఆరోపణలు మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి , పట్టణ కిసాన్ సెల్ పట్టణ మండల అధ్యక్షులు పిడుగు తిరుపతిరెడ్డి, కొమ్ముల సంతోష్ రెడ్డి, డైరెక్టర్ గాజా రాజారెడ్డి, ఇబ్రహీంపట్నం ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకటరెడ్డి ,బండి ప్రశాంత్, రవీందర్ రెడ్డి నాయిని సురేష్ గౌడ్ ,బత్తుల భరత్, మహేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నమెంట్ హాస్పిటల్‌లో పండ్ల పంపిణి



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి,ఆగస్ట్ 01 :** మెట్ పల్లి లయన్ క్లబ్బు వారి ఆధ్వర్యంలో ఈరోజు తల్లిపాల వారోత్సవం సందర్భంగా మెట్ పల్లిలో గవర్నమెంట్ హాస్పిటల్ లో పండ్ల పంపిణి కార్యక్రమం జరిగింది. అనంతరం డాక్టర్ అమరేశ్వర్‌కి ఇటీవల అవార్డు రావడం సందర్భంగా ఆయనకు సన్మానం చేయడం జరిగింది అలాగే హాస్పిటల్‌లో గర్భిణీ బాలింతల తల్లుల కు సేవ కార్యక్రమంలో పాల్గొంటున్న హాస్పిటల్ డాక్టర్లను ఘనంగా సన్మానం చేశారు. అధ్యక్షులు వెల్మల శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ఈరోజు తల్లిపాల వారోత్సవం పురస్క రించుకొని సివిల్ హాస్పిటల్ లో పండ్ల పంపిణీ అలాగే సేవా చేస్తున్న డాక్టర్లకు సన్మానం చేయడం జరిగిందని పిల్లలకు తల్లిపాలు ఎంతో బలం ఉంటుందని విటమిన్స్ లోపాలు లేకుండా పిల్లలు ఉంటారని ప్రతి ఒక్క బాలింత తల్లులు పిల్లలకు పౌష్టికా హారమైన తల్లిపాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాసరావు, కార్యదర్శి జైపాల్ రెడ్డి , కోశాధికారి వేములవాడ చంద్రశేఖర్ , ఇల్లెందుల శ్రీనివాస్,నాంపల్లి వేణుగోపాల్ జోగ జగదీశ్వర్ పాల్గొన్నారు.

## బిసిని ఉపముఖ్యమంత్రిగా ప్రకటించాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 1 :** తెలంగాణ రాష్ట్రంలో బిసిని ఉపముఖ్యమంత్రిగా ప్రకటించాలని కోరుతూ పిసిసి కాంగ్రెస్ సేవాదళ్ సెక్రటరీ బోగోజి ముకేష్ ఖన్నా అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బిసిని ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్లకు లేఖ రాసినట్లు తెలిపారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తి నిబద్ధతతో వ్యవహరిస్తుందని, కాంగ్రెస్ పార్టీకి పేరు రాకుండా బిజెపి బిసి రిజర్వేషన్లను అడ్డుకుంటుందన్నారు. బిసి రిజర్వేషన్లను 9వ షెడ్యుల్లో చేర్చాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నాలో కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 1 :** జగిత్యాల పట్టణంలోని 30 వార్డుకు చెందిన సబ తబస్సుమ్, దుమాల శ్రీనివాస్, నసిమ్ ఫాతిమాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయి. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్బంగా పట్టణ మైనారిటీ సీనియర్ నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజహిద్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దుమాల రాజ్ కుమార్, హౌసింగ్ ఏఈ మిన్హాజ్, వార్డు ఆఫీసర్ సంతోష్ లు ముగ్గు పోశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఫెరోజ్, శ్రీనివాస్, రమేష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ నిబంధన మేరకు

## ఇంటి నిర్మాణం చేపట్టాలి



**-జడ్పీ సీఈఓ గౌతమ్ రెడ్డి**

**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 1 :** ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకోవాలని జడ్పీ సీఈఓ గౌతమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి,ఆన్లైన్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వారు సూచించిన స్థలాన్ని చదును చేసి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి లబ్ధిదారులు 400 స్క్వేర్ ఫీట్స్ కు తగ్గకుండా 600 స్క్వేర్ ఫీట్స్ కు పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు స్థానిక పంచాయతీ కార్యదర్శి అవగాహన కల్పించి ఇంటి నిర్మాణం చేపట్టేలా సూచనలు అందించాలన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల,మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలోని మధ్యాహ్న భోజనం ను, వంట సరుకులను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి, పంచాయతీ కార్యదర్శి లైసెట్టి శేఖర్, కరోబార్ రాజేందర్,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్గటూర్ ఎంపీడీఓగా డి కృపాకర్ బాధ్యతల స్వీకారం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్,ఆగస్ట్ 01 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ నూతన ఎంపీడీఓ గా డి, కృపాకర్ నియామకం కాగా శనివారం సాయంత్రం ఆయన వెల్గటూర్ మండలకార్యాలయం లో బాధ్యతలుస్వీకరించారు. ఈ కార్యాలయంలో ఎంపీడీఓ గా విధులు నిర్వహించిన శ్రీనివాస్ శుక్రవారం పదవీవిరమణ చేయడంతో కృపాకర్ ను ఎంపీడీఓ గా నియమించారు. కోరుట్లలో ఎంపీఓ గా పనిచేసిన ఈయన వెల్గటూర్ ఎంపీడీఓగా నియమితులయ్యారు.

## నేడే మంత్రి అడ్లూరి చేతుల మీదుగా రేషన్ కార్డ్స్ పంపిణి

**చురకలు విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 01 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో నూతన రేషన్ కార్డుల పంపిణి తోపాటు,కళ్యాణలక్ష్మి, షాదీముబారక్,సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సి,ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రానున్నట్లు తహశీల్దార్ శేఖర్ తెలిపారు. మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో జరిగే ఈ కార్యక్రమానికి లబ్ధిదారులు సకాలంలో హాజరుకావాలని వారు కోరారు.

## ఉద్యోగ విరమణ ఉద్యోగులకు సన్మానాలు



**చురకలు విలేఖరి, జగిత్యాల ఆగస్టు 1 :** జిల్లాలో జులై నెలలో ఉద్యోగ విరమణ చెందిన పలువురు ఉద్యోగులను తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానాలు నిర్వహించారు. ఆ ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకి తమ అసోసియేషన్ లో సభ్యత్వం కల్పించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగులకు సత్వరంగా పెన్షనరీ ప్రయోజనాలు కల్పించాలని ప్రభుత్వంను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్,అసోసియేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు వెలముల ప్రకాష్‌రావు, ఎం.డి. యాకూబ్,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి హైర్ బస్ డ్రైవర్ అధ్యక్షుడు సోగాల అంజి



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి ,ఆగస్ట్ 01 :** మెట్‌పల్లి,హైర్ బస్ డ్రైవర్ అసోసియేషన్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షుడు సోగాల అంజి గౌరవ అధ్యక్షులు ఎస్.కె .జహీర్,ఉప అధ్యక్షుడు మాడవేణి శ్రీకాంత్,క్యాషియర్ కంచర్ల మధు,జెర్రీ జగన్,సెక్రటరీ సాజిద్, జనరల్ సెక్రటరీ సుద్దాల వినోద్,సలహా దారులు,కోల వెంకటేష్ సత్యం,రుద్ర శంకర్,తులసి సాయి ప్రసాద్ ,రఫీక్, అసిఫ్, కేంగర్ల శ్రీను,గ్రూప్ ఆర్గనైజర్స్,నల్ల రాజకుమార్, సిహెచ్.సంగ మహేశ్వర్.వాసాల ప్రణీత్,బస్ స్టాండ్ క్లీనర్ ఇంజార్జ్,ఎండీ.అశ్వక్,కార్యవర్గ సభ్యులు శ్రీను,శ్రీకాంత్,చిలక అవినాష్,మనోజ్, విజయ్,వినోద్

## సినారె పురస్కారానికి ఎంపిక

**చురకలు విలేకరి, మెట్‌పల్లి, ఆగస్టు 1 :** మెట్పల్లికి చెందిన జగిత్యాల ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. తత్వాది ప్రమోద్ కుమార్ సినారె పురస్కారానికి ఎంపికయ్యారు. హైద్రాబాద్ లో ఆగస్టు 3న జరిగే కార్యక్రమంలో సినారే కళాపీఠం వారు సినారె పురస్కారానికి అందించనున్నారు. సినారె పురస్కారానికి ప్రమోద్ కుమార్ ఎంపిక కావడం పట్ల నంబి రాజేందర్ శర్మ, మర్రి భాస్కర్, గుంటుక అశోక్, గంగాధర్, మాధవ్, శివానంద్ లు అభినందనలు తెలిపారు.

# మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**-బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపిన మహిళలు**

**-తహసీల్దార్‌కు వినతి పత్రం**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డి పేట ఆగష్టు 01 :** రాష్ట్రంలో అధికారంలో కి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఎల్లారెడ్డిపేట లో బిజెపి పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో అనేక మంది మహిళలు ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన హామీలలోనెలకు 2500 రూపాయల ఆర్థిక సహాయం,కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా ఒక లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామన్న హామీలను వెంటనే నెరవేర్చాలని బీజేపీ మహిళా మోర్చా నాయకురాళ్లు కోరారు.ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాట ఇచ్చిన మరిచిన కాంగ్రెస్ పార్టీ హామీలను మరిచి పోవడాన్ని తాము గుర్తు చేయుటకు ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు మహిళా మోర్చా నాయకురాళ్లు దాసరి పూర్ణిమ,దుంపెన స్రవంతిలు తెలిపారు.మహిళలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరుతూ ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ కు వినతి పత్రం అందచేశారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ తో పాటు జిల్లా బిజెపి మహిళా మోర్చా కార్యదర్శి దుంపెన స్రవంతి, మండల కార్యదర్శి చింతల లహరి ,మాజీ ఎంపిటిసి ధరావత్ రజిత, బూత్ అధ్యక్షులు మాలవత్ స్వరూప,జోనకంటి తేజశ్రీ,అనేక మంది మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్వచర్లలో సత్యసాయి జయంతి ఉత్సవాలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగష్టు 1 :** రామగిరి మండలం కవచర్లలో సత్యసాయి జయంతి ఉత్సవాలు కొనసాగుతున్నాయి.శ్రీ సత్య సాయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా కల్వచర్లలో పల్లకి సేవ, 100 పాటల గానామృతం నిర్వహణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న భగవాన్ శ్రీసత్యసాయిబాబా వారి 100వ పుట్టినరోజు ఉత్సవాల సందర్భంగా సత్య సాయి సేవ సమితి జిల్లా అధ్యక్షులు బోనకాల వెంకటస్వామి, 8వ కాలనీ సత్యసాయి సేవా సమితి కమిటీ నిర్ణయం మేరకు ప్రతిరోజు స్వామివారి స్మరణ, దైవ సంబంధిత గానాలు, పూజలు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా 8వ కాలనీ సత్యసాయి సేవాసమితి కన్వీనర్ నూక రమేష్ తన నివాస గృహం కల్వచర్ల లోని సాయి నిలయం నుండి గ్రామంలోని పురాతన ఆలయాలైన శ్రీ వేణుగోపాలస్వామి, శ్రీ ఉమామహేశ్వర ఆలయాల వరకు స్వామివారి పల్లకి సేవ నిర్వహించి, స్వగృహం సాయి నిలయంలో 100 పాటలు, దేవుని పాటలు, గానా భజన ఆలపించి, సత్య సాయిబాబా స్మరణ జరిపారు. విశ్రాంత సింగరేణి అధికారి నూక రమేష్ గారు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సాయి భక్తులు కాంటేవాడ బుగ్గాజీ, లక్ష్మణ్, గుండా శంకరయ్య, పుల్లూరి అన్వేష్, పింగిలి సుధాకర్, సుబ్బారావు, మల్లయ్య, లక్ష్మీనారాయణ, కొండ సమ్మయ్య, రజిత, స్వరూప, ఇందిరా



కుమారి, గంట వెంకట రమణారెడ్డి, సత్యసాయి సేవాసమితి సేవాదళ్ సభ్యులు, పురప్రముఖులు, సాయి భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నూక రమేష్ గారు భగవాన్ శ్రీ సత్య బాబా సేవా సమితి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలందరి శాంతి, అభివృద్ధి కొరకు భగవాన్ సత్యసాయి శత జయంతి సందర్భంగా వారి ఆశీస్సులతో ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.

# జర్నలిస్టు దామెర రాజేందర్ పై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలి

**- ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్**

**- కలెక్టర్‌ను కలిసిన జర్నలిస్టు నేతలు**

**చురకలు ప్రతినిధి, హనుమకొండ ఆగష్టు 01 :** హన్మకొండ జిల్లాలో ఇటీవల సీనియర్ జర్నలిస్టు దామెర రాజేందర్ పై ఐనవోలు పోలీసులు పెట్టిన తప్పుడు కేసును వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,వల్లాల జగన్,బండి విజయ్ కుమార్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుడుతాడి బాపురావు, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు టీవీ రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్ తదితరులు గురువారం హన్మకొండ జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. జర్నలిస్టు దామెర రాజేందర్ పై




ఐనవోలు పోలీసులు బనాయించిన తప్పుడు కేసు వివరాలను వారు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ,రాజేందర్ గతంలో దాదాపు పదేండ్లు వివిధ పత్రికల్లో రిపోర్టర్ గా పనిచేశారని, ప్రస్తుతం సొంత పత్రికను నడుపుతున్నారని, ఐనవోలు తహశీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై రాజేందర్ పత్రికలో వరుస కథనాలు ప్రచురించారని తెలిపారు. దీనిని మనసులో పెట్టుకున్న ఐనవోలు తహశీల్దార్ రాజేందర్ పై కుట్రపన్ని పథకం ప్రకారం ఓ యూట్యూబర్ సహాయంతో పోలీసులతో కుమ్మక్కై కావాలని తప్పుడు కేసు నమోదు చేయించి జైలుకు పంపించారని ఆరోపించారు. నీతి, నిజాయితీతో వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై ఇలాంటి తప్పుడు కేసులు పెట్టడం సరైంది కాదని అన్నారు. కావాలని ఒకరిద్దరు రాజేందర్ పై సోషల్ మీడియా వేదికగా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, తప్పుడు ప్రచారాలు చేస్తున్న యూట్యూబర్ ను వదిలేసి ఏ తప్పు చేయని జర్నలిస్టు రాజేందర్ పై పోలీసులు అక్రమంగా కేసు బనాయించి వేధిస్తున్నారని అన్నారు.ఈ కుట్రపూరిత అక్రమ కేసు వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టు రాజేందర్ పై పోలీసులు పెట్టిన కేసును ఉపసంహరింపజేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఐనవోలు తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన భూములు, ప్లాట్ల అక్రమ రిజిస్ట్రేషన్ లపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. జర్నలిస్టులపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులకు బాధ్యులైన ఐనవోలు తహశీల్దార్, ఎస్ ఐలను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి జర్నలిస్టు దామెర రాజేందర్ పై అక్రమ కేసు తొలగించక పోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయాల్సి వస్తుందని మామిడి సోమయ్య హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొలమాని గోపాల్, పాలడుగుల సురేందర్, సభ్యులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీ ప్రకారంగా పెన్షన్లను పెంచాలి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగష్టు 01 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలో గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు వికలాంగుల వృద్ధాప్య వితంతుబోదకాలు ఒంటరి మహిళ మరియు గీత కార్మికులు చేనేత కార్మికులు అన్ని రకముల పెన్షన్ పెంపునకు మరియు కొత్త పెన్షన్ ఇవ్వడానికి ప్రభుత్వంపై డిమాండ్ చేస్తూ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ముఖ్యమంత్రి గారు గ్రామాలలో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది ఆగస్టు 13న చలో హైదరాబాద్మహాసభను విజయవంతం చేయడం కొరకుపెద్ద ఎత్తునతరలిరావాలని విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల కో కన్వీనర్ మా రేపు అంజమ్మ ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ మాదిగ వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్పుడమల శోభారాణి గారు ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అందే సామ్యూల్ మాదిగ గారు నిర్మల దేవచారి శకుంతల జ్యోతి పుష్పలత లక్ష్మి స్రవంతి అజ్రవా సువర్ణ వెంకటరవ బాపురావు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉన్న మానేరు ఇసుక సీజ్



**చురకలు విలేఖరి వీణవంక ఆగష్టు 01 :** కరీంనగర్ జిల్లా వీణవంక మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 349 లో గల భూమిలో అక్రమంగా మానేరు ఇసుక ఉందని సమాచారం మేరకు రెవెన్యూ ,పోలీసులు తనిఖీలు చేయగా సుమారుగా 130 ట్రాక్టర్ల ఇసుక ఉందని తేలింది. ఈ ఇసుకను సీజ్ చేసి పూర్తి నివేదికను తాసిల్దార్ కి ఆర్ ఐ రవి అందజేశారు. మీరు వెంట రెవెన్యూ సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు.

## ఇందుర్తి మహమ్మదీయ మస్జిద్ నూతన కమిటీ ఎన్నిక

**-అధ్యక్షుడుగా మహమ్మద్ రఫీ..**

**కార్యదర్శిగా ఉస్మాన్ పాషా ఏకగ్రీవంగా ఎన్నిక**



**చురకలు విలేఖరి ,చిగురుమామిడి ఆగష్టు 01 :** మండలంలోని మేజర్ గ్రామమైన ఇందుర్తి మహమ్మదీయ మస్జిద్ కు, ముస్లిం మైనారిటీ కమ్యూనిటీకి నూతనంగా ఎన్నికైన కమిటీనీ శుక్రవారం (జుమా) నమాజ్ అనంతరం అధికారికంగా ప్రకటించారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా (సదర్ సాబ్) మహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షుడుగా షేక్ ఎక్బాల్ జానీ, కార్యదర్శిగా మహమ్మద్ ఉస్మాన్ పాషా, సహాయ కార్యదర్శి గా మహమ్మద్ షంషీర్ అలీ, కోశాధికారిగా మహమ్మద్ చాంద్ పాషా ఖురేషి, కార్యవర్గ సభ్యులుగా ఎండి అశ్ఫాక్, షేక్ సిరాజ్, ఎండి. ఖాసీం, ఎండి. రాజ్ మహమ్మద్, ఎండి సాధిక్, షేక్ ఉమర్, ఎండి అబ్దుల్ కరీం పాషాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ.. మస్జిద్ అభివృద్ధికి తోడ్పాటునందిస్తామని, మస్జిద్, ఖబ్రస్థాన్, ఈద్గాకు సంబంధించిన పెండింగ్లో ఉన్న పనులు పూర్తి చేసేందుకు శాయ శక్తుల కృషి చేస్తామని పేర్కొన్నారు.గ్రామానికి సంబంధించి నటువంటి ముస్లిం సోదరులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను పరిష్కారం చేసే దిశగా కృషి చేస్తామన్నారు. నూతన కమిటీని ఎన్నుకున్న గ్రామ ముస్లిం సోదరులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో భాజపా పార్టీ సత్తా చాటుతుంది

**-రాష్ట్ర బీజేపీ నాయకులు డా.చిట్నేని రఘు**



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఆగస్టు 1 :** రాబోయే స్థానిక సర్పంచ్, ఎంపీటీసి ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటుతుందని అధికార కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న విధానాలకు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు బుద్ధి చెబుతారని బిజెపి రాష్ట్ర నాయకులు డా.చిట్నేని రఘు అన్నారు .మెట్పల్లి పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పడకేసిందని, వర్షాకాలం కావడంతో గ్రామీణ ప్రాంతాల్లో దోమల బెడదతో పాటు ఇతర సమస్యలతో ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని అన్నారు.రానున్న రోజుల్లో సర్పంచ్, ఎంపీటీసి ఎన్నికలు నిర్వహిస్తే గ్రామీణ ప్రాంతాల్లో బిజెపికి క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఉండడంతో పోటీ చేసిన ప్రతి వద్ద గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అధికార పార్టీ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ సంవత్సర కాలంలోనే వ్యతిరేకత వచ్చిందని అందుకు ఉదాహరణ గాని రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారని ఆయన అన్నారు దీంతో పాటు గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఇప్పుడు కాంగ్రెస్ బిజెపి మధ్యనే పోటీ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజలు గమనిస్తున్నారని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత ఎంతో ముందు చూపుతో బిజెపి పార్టీకి మొగుడు చెబుతున్నారని అన్నారు. అన్ని స్థాయి నాయకులు భాజపా పార్టీకి మద్దతుగా నిలుస్తున్నారని, నిజామాబాద్ ఎంపీ అరవింద్ ఆధ్వర్యంలో పసుపు బోర్డు రావడం రైతుల్లో ఆనందం వెల్లులిసిందని రానున్న రోజుల్లో ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా అటు ప్రజలకు రైతులకు అందిస్తామని ఆయన అన్నారు. అత్యధిక మెజార్టీలతో అత్యధిక స్థానాలు భాజపాటి స్వాధీనం చేసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గేజిటెడ్ సైన్కు వెయ్యా...!

**-అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**




**చురకలు విలేకరి,మల్లాపూర్,ఆగస్టు 1 :** గెజిటెడ్ సంతకానికి వెయ్యి రూపాయలు ఓ ప్రభుత్వాధికారి డిమాండ్ చేసిన సంఘటన మల్లాపూర్ మండలంలో చోటు చేసుకుంది. బాదితుడు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మల్లాపూర్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తికి కల్యాణ లక్ష్మి ఫైళ్ల కోసం గెజిటెడ్ సంతకం అవసరముండగా మల్లాపూర్ మండల కేంద్రంలో పశువైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న అధికారి వద్దకు వెళ్లగా వెయ్యి రూపాయలు తిసుకొని సంతకం చేసినట్లు బాదితుడు తెలిపాడు. ఏదైనా పశువులకు చికిత్స అవసరమైతే అటెండర్ వైద్యం అందిస్తుండగా సక్రమంగా విధులకు హాజరుకాని పశు వైద్యాధికారి సంతకానికి మాత్రం వెయ్యి రూపాయలు డిమాండ్ చేసి మరి తీసుకొని సంతకం చేసినట్లు తెలుస్తోంది. ఈ విషయమై సంబంధిత జిల్లా అధికారులు విచారించి అవినీతికి పాల్పడుతున్న పశువైద్యాధికారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

# మొక్కలను నాటి సంరక్షించాలి



**చురకలు విలేకరి, మెట్పల్లి, ఆగస్టు 1 :** ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మెట్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ తెలిపారు. శుక్రవారం మహిళలచే చెట్లను నాటి వాటిని సంరక్షింపజేయాలని ఉద్దేశ్యంతో ఉమెన్ ఫర్ ట్రీ అనే కార్యక్రమం ద్వారా పట్టణంలోని 15వ వార్డులో పశువుల హాస్పిటల్ ముందు, మినీ ప్రకృతి వనంలో పూల మొక్కలు, వివిధ రకాల మొక్కలను కమిషనర్ టి. మోహన్ ఆధ్వర్యంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలను నాటారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ చెన్నకేశవ స్వామి కోనేరు వద్ద పశువుల హాస్పిటల్ ముందర పూల మొక్కలు నాటడం జరిగిందని, మొక్కలు కావలసినవారు మున్సిపల్ కార్యాలయానికి వచ్చి పూల మరియు పండ్ల మొక్కలు తీసుకువెళ్లాలని, మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఆర్ఐ అక్షయ్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ విష్ణు, టిఎంసి శివ, ముజీబ్, ఎండి నిజాం, అశోక్, నరేష్, ఆర్పీలు, మహిళలు, సిబ్బంది పాల్గొన్నారు.

## నానో యూరియా వాడకంతో

# పంట అధిక దిగుబడి



**చురకలు విలేకరి,మెట్పల్లి రూరల్, ఆగస్టు 1 :** రైతులు పండించే పంటకు అధిక దిగుబడి రావడానికి నానో యూరియా వాడకంపై మొగ్గు చూపించాలని మండల వ్యవసాయ అధికారి దీపిక రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని చౌలమద్ది గ్రామంలో నానో యూరియా వినియోగం పట్ల క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించారు.ప్రస్తుత పరిస్థితుల్లో ఖరీదైన ఎరువులు,అధిక ఉత్పత్తి ఖర్చులు రైతులను ఆర్థికంగా ఒత్తిడికి గురిచేస్తున్నాయని,ఈ నేపథ్యంలో నానో యూరియా రైతులకు ఒక కొత్త ఆశాకిరణంగా నిలుస్తోందని ఏఓ దీపిక అన్నారు.నానో యూరియా అనేది ద్రవరూపంలోని ఎరువు కావున సాధారణ యూరియా లాగా నేల ద్వారా వృథా కాకుండా మొక్కపై పిచికారీ చేయడం వల్ల నేరుగా ఆకుల ద్వారా పంట గ్రహిస్తుందాని రైతులకు మితమైన ఖర్చుతో ఎక్కువ లాభం పొందే అవకాశం ఉందనీ దీనిని ఒక్కో పంటకు రెండుసార్లు మొదటి దశలో 30-35 రోజులకు,రెండవ దశలో 50-55 రోజులకు స్ప్రే చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ నరేష్ రైతులు పాల్గొన్నారు.

## ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలి

**చురకలు విలేకరి,రాయికల్, ఆగస్టు 1 :** రాయికల్ మండలం ఇటిక్యాల్ మోడల్ స్కూల్ లో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కొల్లూరి సంతోష్ అన్నారు. 6వ తరగతి 43, 7వ తరగతి 47, 8వ తరగతిలో27, 9వ తరగతిలో 10,10వ తరగతిలో 9, ఇంటర్ మొదటి సంవత్సరం 44, ద్వితీయ సంవత్సరం 57 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ప్రవేశాల కోసం ఆగస్టు 10వ తేదీలోగా మోడల్ స్కూల్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్సుకరం



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 1 :** తల్లిపాలే బిడ్డకు శ్రేయస్సుకరమని ఐసిడిఎస్ సిడిపివో మమత అన్నారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలంలోని పోలాస గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపివో మమత మాట్లాడుతూ ప్రసవం జరిగిన గంట లోపు బిడ్డకు తల్లిపాలను పట్టించాలని, ముర్రుపాలల్లో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందన్నారు. గర్భిణీలు, బాలింతలు ఎక్కువగా ఆకుకూరలు, పండ్లు, గుడ్లు, పప్పు దినుసులు తీసుకోవాలని సూచించారు.వర్షకాలం నేపథ్యంలో ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం 6 మాసాలు దాటిన పిల్లలకు అన్నప్రసాన చేయించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజశ్రీ, అంగన్వాడీ టీచర్లు మమత, ఉషా, ప్రభ, గంగాలక్ష్మి, శారద, ఆయాలు, మహిళలు పాల్గొన్నారు.

## పాత్రికేయుల కాలనీకి నల్లా కనెక్షన్లు ఇవ్వండి

**-మున్సిపల్ శాఖ జాయింట్ డైరెక్టర్ సాయినాథ్**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 1 :** హుజురాబాద్ పట్టణంలోని కేసి క్యాంపులో ఉన్న జర్నలిస్టు కాలనీలో పాత్రికేయుల నివాస గృహాలకు వెంటనే నల్ల కనెక్షన్లు మంజూరు చేయాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జాయింట్ డైరెక్టర్ సాయినాథ్ ఆదేశించారు. హుజురాబాద్ మునిసిపాలిటీ లో జరుగుతున్న 100 రోజుల ప్రాణాలిక పనులను పరిశీలించేందుకు ఆయన శుక్రవారం హుజరాబాద్ కు వచ్చారు. ఆయా ప్రాంతాల్లో పనులను సుడిగాలిలా పర్యటించి పర్యవేక్షించారు. అనంతరం పాత్రికేయులు తన నల్ల కనెక్షన్ల గురించి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కాగిత రాములు, కామణి రవీందర్ ఇతర కార్యవర్గం, సభ్యులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. పాత్రికేయులు సమాజంలో కీలక భూమిక పోషిస్తారని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వ్యవహరిస్తారని, సమాజంలోని సమస్యలను బయటకు తీసుకు వస్తారని వాటి పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన ప్రశంసించారు. పాత్రికేయుల కాలనీకి నల్ల కనెక్షన్లు వెంటనే ఇవ్వాలని, ఇందులో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని కమిషనర్ కే సమ్మయ్య ను ఆయన అప్పటికప్పుడు ఆదేశించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు, ప్రెస్ క్లబ్ కార్యవర్గం మున్సిపల్ జాయింట్ డైరెక్టర్ సాయినాథ్, కమిషనర్ సమ్మయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 1 :** కమాన్ పూర్ మండలం రొంపిగుంట గ్రామంలో శుక్రవారం రాత్రి ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం ఘనంగా నాయకులు నిర్వహించారు. ఆటో డ్రైవర్లైన సూరం శ్రీనివాస్ ఎండి రషీద్ జి కొమురయ్య సింగం లక్ష్మీనారాయణ బుద్ధ శ్రీనివాస్ తాటికొండ కనకయ్య భద్రపు మల్లయ్య సొల్లు సతీష్ కల్లేపల్లి రాకేష్ ఎండి గౌస్ ఎండి బబ్లు భూతగడ్డల రాజయ్య కృష్ణ ఎండి సాబీర్ ఎండి ఇమ్రాన్ తదితర ఆటో డ్రైవర్లను కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోల నరేందర్ గౌడ్, భాద్రపు శంకర్ మాజీ సర్పంచ్ కుందారపు బాపు,గుమ్మడి శ్రీనివాస్ ఏహెల్పర్ శ్రీను, మాజీ ఉపసర్పంచ్ గుమ్మడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రావణ శుక్రవార వేడుకలు

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

సనాతన సాంప్రదాయాల వారసత్వ నేపథ్యం కలిగిన ప్రాచీన పుణ్య క్షేత్రమైన ధర్మపురిలో నిర్వహిస్తున్న శ్రావణ మాసోత్సవాల నేపథ్యంలో,శుక్రవారం సందర్భంగా అత్యధిక సంఖ్యాకులైన భక్తులు,యాత్రికులు గోదావరి స్నానాలకై తరలి వచ్చారు. ఇటీవలి కాలంలో భక్తుల రద్దీ పెరుగుతున్న క్రమంలో,శ్రావణ మాసపు శుక్రవారం పర్వదినం నాడు ఉదయాత్పూర్వం నుండే పిల్లాపాపలతో, గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించి, మహా సంకల్పాది పూజ నుంచి, గోదావరి మాతను అర్చించారు. జీవనదియైన గోదావరి తమను ఎల్ల వేళలా కరుణించి, కాపాడాలని భక్తి ప్రపత్తులతో అర్థించారు.పర్వకాలంలో మహిళలు పెద్ద సంఖ్యలో ముత్తయిదువులకు వాయినాలను సమర్పించు




కున్నారు.మహా సంకల్పం,దాన ధర్మాది సత్కర్మలను ఆచరించారు.అధిక భక్తులు సనాతన ఆచారంలో భాగంగా గోదావరి తీరంలో కోడి, మేకల లాంటి జంతు బలులతో, మొక్కులు తీర్చుకున్నారు. నది వద్ద వంటలు చేసుకుని మాతకు నైవేద్యాలు సమర్పించి భుజించారు. గోదావరి పౌరోహితుల ఆధ్వర్యంలో తమ గోత్ర నామాదులతో ప్రత్యేక పూజలు,మహా సంకల్పాదులను వేదోక్త సాంప్రదా యాచరణ ప్రకారం ఆచరించారు.అనంతరం దైవ దర్శనాల కొరకు ప్రధానాలయాలకు వెళ్లి , దైవ దర్శనాలు చేసుకున్నారు.మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా దేవస్థానంలోని ప్రధానాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు గావించారు.శ్రీ వేంకటేశ్వర ఆలయంలో లక్ష్మీహారీమాలను,లక్ష్మీ సూక్త హవనాలను,శ్రీ వేంకటేశ్వర, యోగానంద,ఉగ్ర నరసింహ ఆలయాలలో మహా క్షీరాభిషేకాలు నిర్వహించారు.దేవస్థానం ఎసి, ఈఓ శ్రీనివాస్,జక్కు రవీందర్ నేతృత్వంలోని ధర్మ కర్తల ఆద్వర్యంలో, వేదపండితులు,వివిధ ఆలయాల అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక సాంప్రదాయక కార్యక్రమాలను నిర్వహించారు.

**సంతోషిమాత వ్రతాలు**

శ్రీసంతోషి మాత ఆలయంలో సంతోషిమాత వ్రత కార్యక్ర మాలలో పాల్గొన్నారు.క్షేత్రంలోని శ్రీ యోగానంద ఉగ్ర నారసింహ, శ్రీ వేంకటేశ్వర, ఆంజనేయ, శ్రీరామలింగేశ్వర, అక్కపెల్లి రాజేశ్వర ఆలయాలలో, వాడవాడలలోగల శివ పంచాయతనాల యందు సంప్రదాయం వేదోక్త రీతిలో కన్నుల పండువగా, భక్తి ప్రపత్తులతో ప్రత్యేక పూజలు అర్చనలు గావించారు.





# జమ్మికుంట రోడ్డులో క్లీన్ అండ్ గ్రీన్

**-100 రోజుల ప్రణాళికలో దూసుకెళ్తున్న హుజురాబాద్**

**-100 రోజుల ప్రణాళిక పరిశీలించేందుకు..**

**మున్సిపల్ శాఖ జాయింట్ డైరెక్టర్ సాయినాథ్ సుడిగాలి పర్యటన**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 1 :** హుజురాబాద్ పట్టణం 100 రోజుల ప్రణాళికలో ముందుకు దూసుకు వెళ్తోంది.రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మున్సిపల్ పట్టణాల్లో ప్రారంభించిన 100 రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని మున్సిపాలిటీ కమిషనర్ కే సమ్మయ్య విజయ వంతంగా ముందుకు తీసుకువెళ్తున్నారు.శుక్రవారం హుజురాబాద్ లో జరిగిన 100 రోజుల ప్రణాళిక కార్యక్రమానికి మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ జాయింట్ కమిషనర్ సాయినాథ్ హాజరయ్యారు. ఆయన పట్టణంలో సుడిగాలిలా పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో పనులను పరిశీలించి కమిషనర్ సమయను సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.కొద్ది రోజులుగా హుజురాబాద్ మునిసిపాలిటీ పరిధిలో ఒక ప్రణాళిక ప్రకారం ప్రతిరోజు ఒక వార్డులో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సిబ్బందిని ప్రజలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేస్తూ చైతన్య పరుస్తున్నారు.100 రోజుల ప్రణాళికలో భాగంగా ఆయా ఆ వార్డుల్లో ముఖ్యమైన సమస్యలను పరిష్కరిస్తున్నారు.రోడ్ల పక్కకు ఏపుగా పెరిగిన చెట్లను కత్తిరించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేస్తున్నారు.చాలాకాలంగా డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తున్నారు. ఆయా వార్డుల్లో రోడ్ల పక్కన మొక్కలను నాటుతున్నారు. దోమల నివారణ గురించి పారిశుధ్యం గురించి ప్రజలకు సమగ్రంగా వివరిస్తున్నారు.

**సమస్యలు వెంటనే పరిష్కరిస్తాం: కమిషనర్ సమ్మయ్య**

ఎక్కడ పారిశుద్ధ్య సమస్య ఉన్నా వెంటనే పరిష్కరిస్తామని కమిషనర్ సమ్మయ్య వెల్లడించారు. 100 రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్నామని తెలిపారు. కరీంనగర్ రోడ్డులో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్టు తెలిపారు. కోర్టు కాంప్లెక్స్ వద్ద డ్రైనేజీ సమస్య ఉండగా వెంటనే పరిష్కరించామని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణకు ప్రజలు వ్యాపారులు సహకరించాలని ఆయన కోరారు.



ఆయా వార్డుల్లో ప్రజలు చెత్త వాహనాలకు మాత్రమే చెత్తను అందించాలని ఎక్కడా రోడ్డుపైన డ్రైనేజీల్లో పడేయొద్దని ఆయన కోరారు. హుజురాబాద్ను పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకరించాలని కోరారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం జమ్మికుంట రోడ్డులో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లను మునిసిపల్ సిబ్బంది తొలగించారు. డ్రైనేజీలను శుభ్రం చేశారు. మొక్కలను నాటారు. పారిశుద్ధ్య నిర్వహణ నిరంతర ప్రక్రియ అని.. ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య నిర్వహణకు ప్రజల సహకారం అవసరమని కమిషనర్ సమ్మయ్య అన్నారు. పట్టణంలో జమ్మికుంట ప్రధాన రహదారి వెంట పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులతో మల్టీ లేయర్ ప్లాంటేషన్ నిర్వహించారు. రోడ్లకు ఇరువైపులా పెరిగిన గడ్డి మొక్కలను, చెత్తా చెదారమును జంగిల్ క్లియరెన్స్ చేశారు. అలాగే ఇప్పల్ నర్సింగాపూర్లో ఉమెన్ ఫర్ ట్రీస్ కార్యక్రమములో భాగంగా నాటిన 200 మొక్కలను జాయింట్ డైరెక్టర్ సాయినాథ్ పరిశీలించి, వాటి సంరక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్న సిబ్బందిని అభినందించారు. దమ్మక్కపేటలోని రైతు వేదిక వద్ద అమృత్ 2.0 నిధులతో నిర్మి స్తున్న మంచినీటి ట్యాంకు నిర్మాణమును పరిశీలించి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో.. పురపాలక సంఘ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ఎన్. సుధాకర్, టౌన్ ప్లానింగ్ అధికారి అభినవ్, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ అశ్వినీ గాంధీ, వార్డు అధికారులు, సానిటరీ జవాన్లు రోంటాల సుధీర్,ఆరెల్లి రమేష్,టి. కుమారస్వామి, మెప్మా సిబ్బంది కరుమల్ల స్వరూప, ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌కు ఘన సన్మానం

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 1 :** కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ను కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ శుక్రవారం ఘనంగా సన్మానించారు.అలాగే ఇటీవలే కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షునిగా నియమితులైన అనువర్ను వైనాల రాజు సైతం ఘనంగా సన్మానించార.ఇటీవల చైర్మన్గా నియమితులైన వైనాల రాజు మండల కేంద్రంలోని అన్వర్ గృహంలో శాలువాతో సత్కరించి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిషన్ రెడ్డి, అంబిరి శ్రీనివాస్, భూపల్లి రాజయ్య, మల్యాల మహేష్, అయిలవేన మల్లేష్, నూనెటి మల్లికార్జున్, మబ్బు శ్రీనివాస్, పల్లె కనకయ్య, కర్రీ నవీన్, రాజు, మొగిలి, తదితరులు పాల్గొన్నారు.



## మండల కాంగ్రెస్ అధ్యక్షుని సన్మానించిన మైనార్టీ నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 1 :** కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా ఇటీవలే నియమితులైన సయ్యద్ అన్వర్ ను శుక్రవారం అన్వర్ గృహంలో ఘనంగా సన్మానించారు. ముందుగా పుదీనా హారాన్ని డీజే చప్పుడుల మధ్య భాజా భజంత్రీలతో బయలుదేరి కమాన్ పూర్ పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం అన్వర్ ను శాలువాతో సత్కరించి పూలమాలతో సన్మానించారు. మండల అధ్యక్ష పదవి అప్పగించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదెళ్ల శ్రీధర్ బాబుకు రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి శీను బాబులకు మైనార్టీ సోదరులు కృతజ్ఞతలు తెలియజేశారు.మతీన్ షేరు జలీల్ ఇజాస్ గౌస్ అహ్మద్ సాబీర్ లాయక్ చోటు సోహెల్ జావిద్ తదితరులు పాల్గొన్నారు.


## కార్పొరేట్ వైద్యులచే సింగరేణి కార్మికులకు ఉచిత వైద్య శిబిరం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 1 :** రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా సింగరేణి ఉద్యోగులకు వారి కుటుంబసభ్యులు ఈనెల 3 న కేర్ ఆస్పత్రి సింగరేణి వైద్యులచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు పిఎం సుదర్శనం ఒక ప్రకటనలో తెలిపారు.సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మెనేజింగ్ డైరెక్టర్ శ్రీ యన్. బలరామ్ (ఐ.ఆర్.యస్) ఆదేశాల మేరకు కేర్ హాస్పటల్, హైదరాబాదు సూపర్ స్పెషాలిటి డాక్టర్స్ చే ఈనెల 3న (ఆదివారం) రోజున సింగరేణి ఏరియా హాస్పిటల్ గోదావరిఖని నందు ఉద్యోగుల ఆరోగ్య సంక్షేమం కోసం ఉచిత వైద్య శిభిరంను నిర్వహించటం జరుగుతుంది. ఇందులో ప్రదానమైన అత్యున్నతమైన వైద్య బృందం 1).కార్డియాలాజిస్ట్, 2). న్యురోలాజిస్ట్, 3). మెడికల్ గాస్టోలాజిస్ట్, 4).యురోలాజిస్ట్ రానున్నారు. కావున ఇట్టి సందర్భాన్ని పురస్కరించుకొని ఆసక్తి గల సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు తేది: 30- 07-2025 నుండి 02.08.2025 వరకు మెడికల్ కార్డ్ లతో రిజిస్ట్రేషన్ కోసం సింగరేణి ఏరియా హాస్పిటల్ గోదావరిఖని నందు సంప్రదించి ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా అధికార ప్రతినిధి బి.సుదర్శనం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.



# పోటీ పరీక్షల్లో రాణించేందుకు మంచి అవకాశం

**-ఉచిత ఆన్లైన్ తరగతులు సద్వినియోగం చేసుకోవాలి**
**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**-ఎల్లారెడ్డిపేట మహాత్మా జ్యోతిబా పూలే ఇంటర్&డిగ్రీ కళాశాలలో అన్ అకాడమీ ఆన్ లైన్ తరగతులను కేకే మహేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన కలెక్టర్**





**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 01 :** అన్ అకాడమీ ద్వారా అందించే ఉచిత శిక్షణ విద్యార్థులు అన్ని జాతీయ స్థాయి పరీక్షల్లో రాణించేందుకు మంచి అవకాశమని, సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాయ్స్ ఇంటర్& డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలో ఇంటర్ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన అన్ అకాడమీ ఆన్లైన్ క్లాస్ లను శుక్రవారం కేకే మహేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ ప్రారంభించారు .ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ,విద్య ద్వారానే సమాజ,వ్యక్తిగత మార్పుసాధ్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రభుత్వం ఉచిత ఆన్లైన్ శిక్షణ తరగతులు కొనసాగిస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థి పాఠాలు చక్కగా విని నోట్స్ రాసుకోవాలని సూచించారు. మళ్ళీ సాయంకాలం వాటిని మరోసారి చదువుకోవాలని పేర్కొన్నారు. పాఠాల్లో ఏమైనా సందేహాలు వస్తే నివృత్తి చేసుకోవాలని సూచించారు.మ్యాథ్స్, సైన్స్ ఇతర పాఠ్యాంశాల్లో వచ్చే టెస్ట్ సిరీస్ ను ప్రాక్టీస్ చేయాలని కలెక్టర్ తెలిపారు.దీంతో ఐఐటీ,జేఈఈ,నీట్ తదితర జాతీయ స్థాయి పరీక్షల్లో మంచి ప్రతిభ చూపించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. దేశంలోని నిపుణులైన టీచర్ల చే పిల్లలకు బోధన జరుగుతుందని, ఢీల్లీ లో విద్యార్థులకు అందే శిక్షణ నేడు సాంకేతికతను వినియోగించుకుని మన జిల్లాలోని విద్యార్థులకు కూడా అందిస్తున్నా మన్నారు.ప్రతి రోజు కనీసం 2 గంటల పాటు ఆన్ లైన్ కోచ్చింగ్ తీసుకోవాలని తెలిపారు. విద్యార్థి జీవితంలో 10,11,12వ తరగతులు3 సంవత్సరాలు చాలా కీలక సమయ మని,దీనిని సద్వినియోగం చేసుకుంటే జీవితం బాగుంటుందని అన్నారు. ముఖ్యమైన పాఠ్యాంశాలలో బేసిక్స్ ఇంటర్ లో ప్రారంభం అవుతాయని అన్నారు.కాలిక్యులస్, ఆర్గానిక్ ఫార్మింగ్, ఎలక్ట్రో మ్యాగ్నెటిసమ్ వంటి ముఖ్యమైన పాఠ్యాంశాలను కాన్సెప్ట్ పక్కాగా నేర్చుకోవాలని అన్నారు.విద్యార్థులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వరమే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.పేదవారికి విద్య దూరం కాకూడదు కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ,రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పేదవారికి విద్య దూరం కాకూడదని తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ పేదల విద్యకై నిరంతరం కృషి చేస్తూ పెద్ద ఎత్తున పేదలకు నిధులు ఖర్చు చేస్తున్నారన్నారు.దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పేదల కోసం ఫీజు రీబెర్స్మెంట్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు.కరోణ సమయంలో 2019లో సెల్ ఫోన్ల ద్వారా పాఠాలు విన్నట్లు అదేవిధంగా గ్లూబోలేషన్ జరుగుతుంది ఇప్పుడు డిసిషన్ తీసుకువచ్చి ప్రపంచవ్యాప్తంగా మేధావులు చదువు పైన వారి జ్ఞానాన్ని రంగరించి పాఠాలను రికార్డు చేసి మీ అందరికీ వినిపించడానికి పంపడం జరుగుతుందన్నారు,పోటీ పరీక్షలో రాణించడం కోసం మీ తల్లిదండ్రుల ఆశలు కోరికలు నెరవేర్చడం కోసం ప్రభుత్వం ముందుకు వచ్చి డిజిటల్ క్లాసెస్ విద్యా సౌకర్యాన్ని సమకూర్తుందని అన్నారు, కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలో చదివే వాళ్ళు ఎవరు కూడా ఉద్యోగాలు సాధించలేరని ప్రభుత్వ పాఠశాలలో చదివే వారే రేపు ఉద్యోగాలు సాధిస్తారని అన్నారు. మన కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలలో కష్టపడి చదివే కలెక్టర్ అయ్యాడని నేడు ప్రజాసేవ చేస్తున్నాడని ఆయన గుర్తు చేశారు.జిల్లాలో పిల్లలకు ఆన్ లైన్ తరగతుల ద్వారా ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించేందుకు కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని పేర్కొన్నారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సాబేరా బేగం, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం,కళాశాల ప్రిన్సిపాల్ జనార్ధన్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్, ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండా డి రామ్ రెడ్డి,ఏ ఏం సి డైరెక్టర్రు మండే శ్రీనివాస్ యాదవ్ సూడిది రాజేందర్ పొన్నాల తిరుపతిరెడ్డి,పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడ విజయ రెడ్డి వంగ గిరిధర్ రెడ్డి బండారి బాల్రెడ్డి, ఎడ్ల రాజకుమార్, షకీల్, ఉపాధ్యాయులు విద్యార్థులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ ఆది వరహాస్వామి జయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు




**-ఈనెల 5 నుండి 7. తేదీ వరకు కార్యక్రమాలు**
**-హాజరుకానున్న రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 1 :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆది వరహాస్వామి జయంతి ఉత్సవాలు ఈనెల 5 నుండి 7వ తేదీ వరకు నిర్వహించడం నారు. దీనికిగాను పూర్తిస్థాయిలో ఏర్పాటులు చురుకుగా కొనసాగుతున్నాయి.ఈ ఏర్పాట్లను ఆలయ ఈవో కాంతారెడ్డి మరియు ఆలయ ప్రధాన అర్చకులు కలకుంట్ల వరప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ముందస్తు జాగ్రత్తలను తీసుకోవడం జరుగుతుంది. ఈనెల 5వ తేదీనఉ.8-30 గం.ల నుండి నిత్యాభిషేకం, గోపూజ, తీర్థప్రసాద గోష్ఠి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతాయి.ఉ.10-00 గం.ల నుండి గృహ - భూ సమస్యల నివారణకై, సర్వకార్య సిద్ధి కొఱకై ఆది వరాహ హవనము, తీర్థ ప్రసాద గోష్ఠి నిర్వహిస్తారు. అలాగే ఆరవ తేదీన ఉ.8-30 గం.ల నుండి నిత్యాభిషేకం, గోపూజ, తీర్థప్రసాద గోష్ఠి తదితర కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు.ఉ.10-00 గం.ల నుండిశ్రీ,భూ ఆదివరాహస్వామి వారి కళ్యాణ మహోత్సవము వివాహ సంబంధ సమస్యల నివారణకై పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.మ.12-30 గం.లకు నిత్య పూర్ణాహుతి, తీర్థప్రసాద గోష్ఠి నిర్వహిస్తారు.సా.6-00 గం.ల నుండి శ్రీ విష్ణుసహస్ర నామ స్తోత్ర పారాయణము, నిత్య హోమం, పూర్ణాహుతి, తీర్థప్రసాద గోష్ఠి కార్యక్రమాలు జరగనున్నాయి. అలాగే ఏడవ తేదీన ఉ.5-30 గం.ల నుండి సుప్రభాతం,నిత్య తిరువారాధన , సేవాకాలము ఉ.8-30 గం.ల నుండి నిత్యాభిషేకం, గోపూజ,ఉ.9-00 గం.ల నుండి వరాహ జయంతిని పురస్కరించుకొని అష్టోత్తర శతఘటాభిషేక మహోత్సవము 108 కలశములతో అభిషేకం పూర్ణాహుతి, తీర్థప్రసాద గోష్ఠి నిర్వహించడం జరుగుతుంది.శ్రీ,భూ ఆదివరాహ స్వామి కళ్యాణ మహోత్సవము తో కార్యక్రమాలు ముగియనున్నాయి.





# పర్యావరణాన్ని కాపాడడానికి తగిన చర్యలు తీసుకోండి

**-పర్యావరణ శాస్త్రవేత్త తరుణ్ కుమార్**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 1 :** సింగరేణి గనుల విస్తరణలో పర్యావరణాన్ని కాపాడడానికి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వ పర్యావరణ అడ్వైజర్, శాస్త్రవేత్త హైదరాబాద్ రీజియన్ కె.తరుణ్ కుమార్ అన్నారు.శుక్రవారం ఆయన రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో పర్యటించారు.ముందుగా జి.ఎం కార్యాలయం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, కార్పొరేట్ ఎన్విరాన్మెంట్ విభాగం జనరల్ మేనేజర్ బానోత్ సైదులు లతోపాటు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వివిధ గనులలో, ఏరియాలో పర్యావరణాన్ని కాపాడేందుకు తీసుకుంటున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి వివరించారు. అనంతరం రామగుండం కోల్ మైన్ ఏర్పాటు కోసం సర్టిఫైడ్ కాంప్లాన్స్ రిపోర్టు లో భాగంగా జీడీకే-10 ఇంక్లైన్, అడ్రియాల లాంగ్ వాల్, ఓ.సి.పి-2 ఉపరితల గనులను సందర్శించి గనుల విస్తరణలో పర్యావరణాన్ని కాపాడేందుకు చేస్తున్న పనులను పరిశీలించారు.అడ్రియాల లాంగ్వల్ గని ఆవరణలో మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటుజియం యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్.వెంకటరమణ, జె.రాజశేఖర్, కె.జనార్ధన్, ఎన్విరాన్మెంటల్ డి.జి.యం పి.రాజారెడ్డి, ఏరియా సర్వే అధికారి జనార్ధనరెడ్డి, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, మేనేజర్లు కె.వి.రామరావు, సునీల్ కుమార్, సుధాకర్, అధికారులు కిషన్, రవికిరణ్, సురేష్, మేఘన, ఇతర అధికారులు పాల్గొన్నారు.